19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం నవంబర్ 3 2024




### కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం
# ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దాం

- -పగలు...పంతాలతో సాధించేదేమీలేదు.
- -కమీషన్లకు కక్కుర్తి పడి కేంద్ర నిధులను డైవర్ట్ చేశారు.
- -మోదీ హయాంలో రాష్ట్రానికి అత్యధిక సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు
- -గత పాలనలో ప్రోటోకాల్ పాటించలే...
- -కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి
- -బండి సంజయ్ కుమార్ మల్యాల నుండి కాచారం వరకు రూ.25 కోట్లతో డబుల్ లైన్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 2:** పగలు, పంతాలు, రాజకీయ కక్షలతో సాధించేదేమీ లేదని, కార్యకర్తలు కొట్టుకోవడం, గొడవలు పడటం తప్ప, ఎన్నికల వరకే రాజకీయాలు అని, ఆ తరువాత రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధి చేసుకుందామని, ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచారు. శనివారం చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కేంద్రానికి విచ్చేసిన బండి సంజయ్ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభతో కలిసి రూ.25 కోట్ల వ్యయంతో మల్యాల చౌరస్తా నుండి కాచారం వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా నేతలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ ప్రోటోకాల్ పాటించలేదని, కేంద్రం మంజూరు చేసిన నిధులను కూడా దారి మళ్లించిందని మండిపడ్డారు. కమీషన్లు, పేరు ప్రఖ్యాతలకే ప్రాధాన్యమిచ్చిందే తప్ప నిబంధనల ప్రకారం పనిచేయలేదని, -మిగతా 2లో

### స్థానిక సంస్థల ఎన్నికల్లో
# బిజెపి సత్తా చాటుతుంది

- -కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా అభివృద్ధి చేసింది ఏమిలేదు
- -నిజామాబాద్ ఎంపి ధర్మపురి ఆర్వింద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 2 : రాష్ట్రంలో జరిగే స్థానికసంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త అభివృద్ధి చేసింది ఏమిలేదని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఎంపి అర్విండ్ ముఖ్య అతిధిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రంగా ఉంటే అప్పుల రాష్ట్రంగా మార్చారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చారన్నారు. కుల గణనను పూర్తి చేసిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, ఏలాంటి అవకతవకలు లేకుండా సర్వే జరిపించాలని, బిజెపి ఎల్లవేళలా సహకరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా బిజెపి సత్తా చాటుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని రైతులు, మహిళలు తిట్టుకుంటున్నారని, వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఏమోకాని, రైతులకు సరిపడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ నియంతలా పాలన సాగించిందని, కేటిఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు తిరగబడుతారన్నారు. కోరుట్ల మాదిరిగా జగిత్యాలలో కూడా బిజెపి సభ్యత్వ నమోదును. విజయవంతంగా పూర్తి చేయాలని బిజెపి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి. జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ. జిల్లా సభ్యత్వ కన్వీనర్ డా.రఘు, సీనియర్ నాయకులు కన్నం అంజయ్య, మండలాల అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను
# వెంటనే ప్రారంభించాలి

- -ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి.
- -రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు.
- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 2:** జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం-మిగతా 2లో

# బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తా





- - నన్ను గెలిపించండి - మీరు గెలవండి
- -పట్టభద్రులకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భరోసా
- - ప్రతి పట్టభద్రుడు నవంబర్ 6 లోపు ఓటు నమోదు చేసుకోవాలి

**చురకలు విలేఖరి, కామారెడ్డి, నవంబర్ 2 :** ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు వారికి ( మినిమం బేసిక్ సాలరీ ) కనీస వేతనం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు...శనివారం ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పలు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు పట్టభద్రులతో సమావేశం నిర్వహించి తనకు మద్దతు తెలుపాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని సమాన పనికి సమాన వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకుని కోటి మంది ప్రైవేట్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు -మిగతా 2లో

## దత్తత ఉత్తర్వులు జారీ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 2:** కరీంనగర్ బాలసదనంకు చెందిన 10 సంవత్సరాల బాలికను కరీంనగర్ జిల్లాకు చెందిన దంపతులకు గత ఆగస్టులో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చారు. అందుకు సంబంధించిన దత్తత ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యాంప్ ఆఫిస్ లో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలిక చదువు, తల్లీ తండ్రులతో ఉన్న అనుబంధం గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలు లేని దంపతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీసీపీవో దుర్ధన పర్వీన్, పిఓ ఎన్ఐసీ తిరుపతి, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### -ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 02 :** జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా ఎచూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూలి, జిల్లాలో ఇప్పటివరకు 175 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, నేడు మరో 73 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని, సిరిసిల్ల జిల్లాలో అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లకు గాను ఆపీరియల్ పార్క్ వద్ద స్పేస్ అందుబాటులో ఉందన్నారు.

# బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తా

**మొదటి పేజీ తరువాయి.....**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి వారి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని నన్ను గెలిపించండి- మీరు గెలవండి అని పట్టభద్రులకు పిలుపునిచ్చారు... కామా రెడ్డి జిల్లా కేంద్రం లో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలు లేకపోవడం చాలా బాధాకరమని తాను ఎమ్మెల్సీగా గెలిస్తే పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలలు నెలకొల్పుతానని హామీ ఇచ్చారు.. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపుతానని.. ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేసి పట్టభద్రులకు అండగా ఉంటానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు విడుదల గాక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని.. వారికి ప్రతి 3 నెలలకు ఒకసారి విడుదల అయ్యే విధంగా వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు..ప్రైవేట్ స్కూల్ , కళాశాల ల అనుమతి సందర్భంగా కొన్ని కఠిన నిబంధనలు ఉన్నాయని.. వాటిని సులభతరం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే వేతనాన్ని నిరుపేద విద్యార్థులకు, పట్టభద్రుల సంక్షేమానికి ఒక నిధి ఏర్పాటు చేసి వారి అవసరాల కోసం ఖర్చు చేస్తానని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలలో పనిచేస్తున్న పార్ట్ టైం , గెస్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.. నవంబర్ 6లోపు ఓటును నమోదు చేసుకోవాలి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చివరి తేదీ నవంబర్ 6 వరకే ఉందని .కేవలం 5 రోజులు మాత్రమే మిగిలి ఉందని.. ఓటరుగా నమోదు కోసం 924 002 1444 నెంబరుకు మిస్డ్ కాల్ ఇస్తే తమ సిబ్బంది మీ వద్దకు వచ్చి ఓటర్ నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు.. ఓటరు నమోదు కోసం .డిగ్రీ మెమో ఒరిజినల్ లేదా ప్రొవిజినల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నంబర్, ఇ-మెయిల్ ఐడి అన్నింటిని ఈ నెంబర్‌కు 91602 94441 వాట్సాఫ్ చేస్తే తమ సిబ్బంది సహకరిస్తారని అన్నారు..లేదా గూగుల్ ఫామ్ లింక్ తో నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు.. ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 1, 2021లోపు డిగ్రీ పూర్తయిన వారుఅర్హులు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**మొదటి పేజీ తరువాయి....** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని, జిల్లాలో అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లలో స్పేస్ అందుబాటులో ఉందని, రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం

# ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దాం

**మొదటి పేజీ తరువాయి...**
అధికారులను కూడా పనిచేసుకోని వ్వలేదన్నారు. ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమాన్ని పూర్తి చేయడాన్ని గమనించిన బండి సంజయ్ ఆనందం వ్యక్తం చేశారు. చాలా రోజుల తరువాత ప్రోటోకాల్ ను పాటించడం కన్పించింది. ఇది మంచి వాతావరణం. అధికారులు కూడా ఆనందంగా ఉన్నారు. గతంలో ఎట్లుందో మీరు చూశారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రోటోకాల్ పాటించలే. నిబంధనలను ఉల్లంఘించారన్నారు. కమీషన్లకే పరిమితమై పనులు పక్కన పెట్టారని, నిబంధనలు పాటించకుంచకుండ అధికారులను కూడా పని చేయకుండా ఒత్తిడి తెచ్చారన్నారు. పేరు ప్రఖ్యాతులకే బీఆర్ఎస్ ప్రాధాన్యతనిచ్చిందన్నారు. గతంలో కేంద్రం మంజూరు చేసిన నిధులను దారి మళ్లించారన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని, నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాలన్నదే మా అభిమతమన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను సద్వినియోగమయ్యేలా నేడు మంజూరు చేసిన రూ.25 కోట్ల నిధులను మల్యాల నుండి కాచారం వరకు డబుల్ లైన్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. రోడ్డు విస్తరణ కోసం నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీకి, నితిన్ గడ్కారీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి గడ్కరీ అత్యధిక నిధులు మంజూరు చేశారని, తెలంగాణ రాష్ట్రానికి అత్యధికంగా సీఆర్ఐఎఫ్ నిధులు కేటాయించారన్నారు. పగలు, పంతాలతో సాధించేదేమీ లేదని, కార్యకర్తలు కొట్టుకోవడం, గొడవలు జరగడం తప్ప జరిగేదేమీ లేదని, గొడవలు పక్కనపెట్టి రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. రోడ్డు విస్తరణ పనుల విషయంలో సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి రూ. 20 కోట్లు ఇచ్చి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇకముందు పార్టీలకతీతంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# వృద్ధాప్యంలో దంత సమస్యలకు ఆధునిక పరిష్కారం

**-సీనియర్ దంత వైద్యనిపుణులు, ఇంప్లాంటాలజీస్ట్ డాక్టర్ హరి విక్రమ్**



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 2 :** వృద్ధాప్యంలో దంత సమస్యలు తీవ్ర దుష్ప్రభావాన్ని చూపుతాయని జగిత్యాల జిల్లా కేంద్రంలోని అభిషేక్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల సీనియర్ దంత వైద్యనిపుణులు, ఇంప్లాంటాలజిస్ట్ డాక్టర్ హరి విక్రమ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ కార్యాలయంలో సీనియర్ సిటిజెన్లకు దంత సమస్యలు-పరిష్కారం పై డాక్టర్ హరి విక్రమ్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో 65 ఏళ్లు దాటిన వారిలో పూర్తిగా దంతాలు కోల్పోయే వారు సుమారు 30-40 శాతం మంది వరకూ ఉంటారని పేర్కొన్నారు. నోటి ఆరోగ్య సంరక్షణను నిర్లక్ష్యం చేస్తే దంతాలు త్వరగా ఊడిపోతాయన్నారు. వృద్ధాప్యంలో ఎదురవుతున్న దంత సమస్యలకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారం లభిస్తుందన్నారు. సాధారణంగా ఎక్కువ మంది దంత సమస్యలను తేలిగ్గా తీసుకుంటారు. నోటి శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వరు. దీంతో వయసు పైబడుతున్న కొద్దీ దంతాలు ఊడిపోతుంటాయి. ఆహారాన్ని సరిగ్గా నమిలి తినలేరు. ముఖంలోనూ మార్పులు కనిపిస్తాయి. ఈ సమస్యలన్నింటికీ ఇప్పుడున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కృత్రిమ దంతాలను అమర్చవచ్చు. కట్టుడు దంతాల మాదిరిగా కాకుండా.. ఇప్పుడొస్తున్న అధునాతన ఇంప్లాంట్లు సహజ సిద్ధంగా అమరుతాయి. వృద్ధుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు.. ఆరోగ్య సమస్యలను కూడా దూరం చేయొచ్చు. జీవన నాణ్యత కూడా పెరుగుతుంది. పలు దంత వైద్య విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.సి. హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ కుమార్, కొయ్యడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, రాజ్ గోపాల్ చారి, బి.కరుణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చి రెడ్డి,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, జిల్లా, డివిజన్, మండల,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పిఆర్ఏఈలు



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 2 :** జగిత్యాల నియోజకవర్గంలోని సారంగాపూర్, బీర్ పూర్ మండలాల పంచాయితీ రాజ్ శాఖ ఏఈలుగా నూతనంగా నియమితులైన కళ్యాణ్ వర్మ, విశ్వేందర్ రావులు శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏఈలు కళ్యాణ్ వర్మ, విశ్వేందర్ రావులు ఎమ్మెల్యే సంజయ్ కు పుష్పగుచ్చం అందించారు.

## మాజీ మంత్రిని పరామర్శించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 2 :** మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీ నరసమ్మ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని శనివారం జగిత్యాల డా. సంజయ్ కుమార్ పరామర్శించారు. అంతకుముందు లక్ష్మీ నరసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంటా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 2 :** రైతులకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్బంగా శనివారం మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో మెట్లచిట్టాపూర్ ప్రాథమిక సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ ఛైర్మెన్ కేశిరెడ్డీ నవీన్, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, గ్రామ రైతులతో కలిసి ప్రారంభించారు.గ్రామాల్లో మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేపట్టేందుకే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదన్నారు.ఇల్లెందుల శ్రీను, గడ్డం రాజారెడ్డి, మెండె రమేష్, బొల్లే గంగా నర్సయ్య, మారుతి,రైతులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 2:** జగిత్యాల టవర్ సర్కిల్ లో గురువారం రాత్రి అగ్ని ప్రమాదానికి గురై అమ్మాజీ రెడీమేడ్ దుస్తుల దుకాణం దగ్దం కాగా, విషయం తెలుసుకున్న కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితుడు ప్రసాద్ ను ఎమ్మెల్సీ పరామర్శించి అగ్ని ప్రమాదానికి గల కారణాలు, నష్టాన్ని తెలుసుకున్నారు. డ్రెస్సెస్ నిర్వాహకుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి నష్టాన్ని వివరించారు. 20 సంవత్సరాల కష్టం 25 నిమిషాలలో బూడిద అయిపోయిందని వాపోయారు. ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చానని డ్రెస్సెస్ నిర్వాహకుడు తెలిపారు. అయితే ఘటన బాధాకరమని ప్రసాద్ కష్టం తనకు తెలుసని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వపరమైన ఏ సహాయం అయినా తాను తోడుంటానని కుటుంబానికి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ నాయకుడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, కమాటల శ్రీనివాస్, గాజుల రాజేందర్, రేపల్లె హరి, కొక్కుల గంగాధర్ లు ఎమ్మెల్సీ వెంట ఉన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే, ఎంపీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (02):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చెందిన ఏలిసే శాంతభూషణ్ కుమార్తె ,రైతు నాయకులు ఏలిసే పాపన్న మనవరాలి వివాహం అదివారం జరగనుండగా శనివారం వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన హల్దీ కార్యక్రమానికి ముందస్తుగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ,కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ వేరువేరుగా విచ్చేసి నూతన వదువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్లో ఇంటర్మీడియేట్ ఏర్పాటు చేయాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 2 :** కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ ప్రస్తుతం పదో తరగతి వరకు మాత్రమే ఉండడంతో భవిష్యత్తులో విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడకుండా ఇంటర్మీడియేట్ ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్లో ప్రస్తుతం పదో తరగతి వరకు మాత్రమే విద్యను అభ్యసించే అవకాశం ఉందని, వచ్చే ఏడాది నుండి ఇంటర్మిడియేట్ విద్య అభ్యసించేందుకు విద్యార్థులకు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, పొలాస రమేష్, రఘు, కిషన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి సూర్యారావు మృతి



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 2 :** ప్రాచీన పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆలయ మాజీ చైర్మన్, తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జువ్వాడి సూర్యారావు శనివారం హైద్రాబాద్లోని ఓఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. జువ్వాడి సూర్యారావుకు నలుగురు కుమార్తెలు ఉండగా, ఓ కుమార్తె శ్రీదేవి హైకోర్టులో న్యాయమూర్తిగా పని చేస్తున్నారు. సూర్యారావు మృతిపట్ల పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు. సూర్యారావు అంత్యక్రియలు నేడు తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 2 :** మల్లాపూర్ మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 41 మంది లబ్దిదారులకు రూ 1,192,500 విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందజేసి, సమస్యలేమైన ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పండుగగా పేరుగాంచిన గోవర్ధనగిరి పూజలు

**చురకలు విలేఖరి,ముస్తాబాద్ ,నవంబర్ 2 :** ఒక సంఘటన విషయంలో ఇంద్రుడు శ్రీకృష్ణుని దగ్గరికి వచ్చి శరణు కోరిన విషయంపై కృష్ణుడు క్షమించిన నాటి నుండి ఇంద్ర యాగం అనే పూజ రాను రాను గోవర్ధన పూజగా మారింది.

**పూజ ప్రాముఖ్యత**

శుక్రవారం రోజున దేశవ్యాప్తంగా గోవర్ధన పూజలు జరుపుకున్నారు. శ్రీకృష్ణ భగవానుడి ఆరాధనకు అంకితం చేయబడింది అతను ఇంద్రదేవుని కోపం ఉండి ప్రజలను రక్షించడానికి గోవర్ధన కొండను ఎత్తిన జ్ఞాపకార్థంగా ఈ యొక్క చరిత్రకు ప్రాముఖ్యత దాల్చింది.గోవర్ధన పూజకు సంబంధించిన పౌరాణిక కదా శ్రీకృష్ణుడు ఇంద్రుని గర్వాన్ని అణిచివేసి గోవర్ధన పర్వతాన్ని పూజించాడు. ఈ రోజున ప్రజలు తమ ఇళ్లలో ఆవుపేడతో గోవర్ధన పర్వతాన్ని తయారుచేసి కొందరు ఆవుపేడను పూజిస్తారు మరియు కొంతమంది ఆవు పేడతో భూమిపై గోవర్ధన్ చేస్తారు.పండుగ ఉద్దేశం ఇంద్రుని అహంకారాన్ని తొలగించడం ద్వారా గోవర్ధన పర్వతానికి ఈ పూజ ప్రారంభమైంది. గోవర్ధన పూజ అనేది సమాజం భాగస్వామ్యం మరియు ప్రకృతి సమృద్ధిని గుర్తించే వేడుక ఇది భూమి అందించిన వనరులను అభినందించడానికి మరియు పర్యావరణం పట్ల బాధ్యత భావాన్ని



పెంపొందించడానికి ప్రజలను ప్రోత్సహిస్తుంది.

**పూజలు ఎలా ప్రారంభిస్తారు**

ఆ రోజు ఉదయాన్నే లేచి, తల స్నానం చేసి,ఆవు పేడతో శ్రీకృష్ణుని విగ్రహాన్ని తయారుచేసి షాడోపచారులతో శ్రీకృష్ణుని ఆదరిస్తూ,అన్నప్రాశులు, రకరకాల పిండి వంటలు,పదార్థాలు శ్రీకృష్ణునికి నైవేద్యంగా సమర్పించి ఆ తర్వాత ఆటపాటలతో సంతోషంగా గడిపి,ఈ ప్రసాదాన్ని సామూహికంగా పూజిస్తారు.

**గోవర్ధన గిరి అని పేరు ఎందుకు వచ్చింది**

గోవర్ధనగిరి అనేది ఒక సంస్కృత పదం భాగవతంలో ప్రస్తావించబడిన ఒక పర్వతం పేరు. దీనిని హిందువులు పవిత్రంగా భావిస్తారు.ఈ పర్వతం ప్రస్తుతం బృందావనం పట్టణానికి సమీపంలో ఉంది.గోవర్ధనం అనగా గోవుల్ని వర్ధనం అనగా వృద్ధి చేయడం అని అర్థం.శ్రీకృష్ణుడు యాదుల కులంలో ఉండగా ఒకసారి దేవేంద్రుడు యాదవులపై కోపించి కుండపోతగా వర్షం కురిపించాడు అప్పుడు వారు శ్రీకృష్ణుని వేడుకొనగా తన చిటికెన వేలుతో ఈ పర్వతాన్ని పైకి ఎత్తగా వారంతా ఆ వర్షం తగ్గేవరకు దాని కిందన తలదాచుకుంటారు. కృష్ణుని వైష్ణవ భక్తులు ఎక్కువగా ఈ ప్రాంతంలో ఉంటారు. ఈ విధంగా శ్రీకృష్ణుడు అక్కడివారికి ఈ విధమైన అండగా నిలవడంతో అక్కడ ప్రజలు ఈ కొండ చుట్టూ జపాలు, గానాలు, భజనలు, గిరి ప్రదక్షిణలు చేస్తుంటారు. ఈ గిరి పరిసర ప్రాంతాలలో శ్రీకృష్ణుడు, బలరాముడు వాళ్ళు చాలా విశేషమని ప్రాముఖ్యంగా వెలుగులోకి వచ్చింది.

**దేవేంద్రుని కోపానికి గల కారణాలు**

పౌరాణిక నమ్మకం ప్రకారం శ్రీకృష్ణుడు ఒకరోజు ప్రజలందరూ వివిధ రకాల వంటకాలు తయారు చేయడం పూజ మండపం అలంకరించడం మరియు తెల్లవారుజాము నుండి పూజా సామాజిక సేకరించడంలో నిమగ్నమై ఉండడం చూశాడు. అప్పుడు శ్రీకృష్ణుడు యశోదన అడిగారు. ఈ రోజున ఈ ప్రజలందరూ ఎవరిని పూజించడానికి సిద్ధమవుతున్నారు అనడిగా తల్లి యశోద కొడుకుకు బ్రజ్ ప్రజలందరూ ఇంద్రుని పూజించడానికి సిద్ధమవుతుందని తెలుపగా అప్పుడు అందరు ఎందుకు పూజిస్తారని అడగగా దీంతో తల్లి యశోద మాట్లాడుతూ దేవేంద్రుడు ఆవులకు మేతగా వర్షాలకు ఇస్తారని చెప్పాడు. అప్పుడు దేవేంద్రుని కర్తవ్యం వర్షం అందించడం కదా, మనం పూజించవలసి వస్తే మనం గోవర్ధన పర్వతాన్ని పూజించాలి. ఎందుకంటే మనం ఆవులు అక్కడ మేపుతాం మరియు గోవర్ధన పర్వతం నుండి పనులు పువ్వులు కూరగాయలు మొదలైనవి కూడా లభిస్తాయి దీని తర్వాత రోజు ప్రజలందరూ దేవేంద్రునికి బదులుగా గోవర్ధన పర్వతాన్ని పూజించడం ప్రారంభించారు. దేవరాజు ఇంద్రుడు దీనికి అవమానంగా భావించి కోపంతో ఉండబోత వర్షం కురిపిస్తారు.ఇది చుట్టూ వినాశనం కలిగించింది. తనకు తమ పశువులకు కాపాడేందుకు అందరు పరుగులు తీశారు అప్పుడు బ్రెస్ ప్రజలు ఈ పత్తులు తమపైకి తెచ్చేందుకు కృష్ణుని నిర్మించడం ప్రారంభించారు.ఇది విన్న శ్రీకృష్ణుడు దేవేంద్రుని అహంకారం తొలగించి ప్రజలందరి రక్షించడానికి గోవర్ధన ఫలితాన్ని పైకి ఎత్తాడు వాసులందరూ గోవర్ధన పర్వత కిందికి ఆశయం పొంది దీని తర్వాత దేవేందర్ ని తన తప్పును గ్రహించి శ్రీకృష్ణుని క్షమాపణ చెప్పి చెప్పాడు.ఇది గోవర్ధన పూజలో గోవర్ధన పర్వతాన్ని పూజించి సంప్రదాయంగా ప్రారంభమైంది.

## గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 2 :** పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.కెశోరం కాంట్రాక్టు కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు & డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో సన్మానం జరిగింది.ఇటీవల పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్ గా అన్నయ్య గౌడ్ ని నియమించడం జరిగింది, పెద్దపల్లి లో అంతటి అన్నయ్య గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన సూర సమ్మయ్య , ఈ కార్యక్రమంలో కొలిపాక సుజాత కౌన్సిలర్, లావణ్య- నాగరాజు జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ ఉప- అధ్యక్షురాలు, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తలారి శంకర్, వేల్పుల రాజ్ కుమార్, మంచినీళ్ల భాస్కర్, డాక్టర్ తిరుపతి, చిలగని రాజేష్ , రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 02 :** సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలోని తంగాళ్లపల్లి మండలం చిన్నలింగపూర్ గ్రామానికి చెందిన శ్యాగా రాంచరణ్ తండ్రి పేరు/ రవీందర్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి చిన్నలింగపూర్ ఎంపీటీసీ బైరినేని రాము తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 1,50,000/- రూపాయలు మంజూరు చేపించారు .అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్ర సహాయ హెూంమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



**-బిజెపి మండల అధ్యక్షులు మెర్గు అంజాగౌడ్**

**చురకలు విలేకరి,ముస్తాబాద్, నవంబర్ 2 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై అభివృద్ధి చేయడం లేదని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు అని,పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించారని, మీరు చెప్తే అభివృద్ధి చేసే పరిస్థితుల్లో మేము లేమని కేంద్రంలో ఉన్న మా ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడు ఏమి అవసరం ఉన్నదో వారి సౌకర్యార్థం ఎంత పని చేయాలో అంత పని చేయడానికి కేంద్ర ప్రభుత్వం అండతో బండి సంజయ్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.రెండవసారి కరీంనగర్ ఎంపీగా గెలవగానే ఎంపీ నిధుల నుండి కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజల సంక్షేమం కోసం నిధులు మంజూరు చేశారని తెలిపారు.కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు మీరు గెలిచినప్పుడు అభివృద్ధి చేసి ఉంటే రెండు దపాలుగా మీకెందుకు అవకాశం ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మెర్గు అంజాగౌడ్,ప్రధాన కార్యదర్శి బాద నరేష్, నాయకులు తిరుపతి యాదవ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన ఆర్.ఎం.పి కూతురుకు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 02 :** ఎల్లారెడ్డి పేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన పాముల పావని కి ఎంబిబిఎస్ సీటు వచ్చిన సందర్భంగా శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం సన్మానం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామంలో గతంలో తిరుమల వంశం నుండి కెవి వెంకటరమణ చార్యులు డాక్టర్ కాగా పుట్ట మల్లికార్జున్ పాముల శ్రీలేఖ నాలుగవ వ్యక్తిగా పాముల పావని వైద్య వృత్తిలో చేరిందని హైదరాబాదులోని పటాన్ చెరువులో గల టిఆర్ఆర్ కళాశాలలో సీటు సాదించారు పావని ని క్రమ శిక్షణ లో చదివించిన తల్లిదండ్రులు పాముల శ్రీనివాస్ లత దంపతుల జీవితం ధన్యమైందన్నారు పావని బాగా చదువుకొని పేద ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాజీ సర్పంచ్ నిమ్మ నారాయణరెడ్డి గౌడ సంఘం అధ్యక్షులు లింగాల నర్సయ్య ఉపాధ్యాయులు రాజు సుజన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏజీపి పసుల కృష్ణకు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 02 :** సిరిసిల్ల సివిల్ కోర్టు లోఏజీపి గా నియమితులైన పసుల కృష్ణను శనివారం తన ఆఫీసులో మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, మండల అధ్యక్షులు, సెస్ డైరెక్టర్ కృష్ణ హరి, సీనియర్ నాయకులు ఎఎంసి చెర్మెనులు అందె సుభాష్, గుల్లపల్లి నరసింహారెడ్డి , బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పిల్లి కిషన్ లు కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**-మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలింపు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 02 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన ఇసంపల్లి ఆశిష్(19). తన స్నేహితులతో కలిసి పని నిమిత్తం బైక్ పై గర్జనపల్లి నుంచి అడవి పదిర వైపు వెళ్తుండగా వడ్డెర కాలనీ వద్ద గల కల్వర్టు దగ్గర ప్రమాదవశత్తు అదుపుతప్పి పడిపోగా ఆశిష్ తలకు వెన్నుపూస భాగంలో బలమైన గాయాలు అయ్యాయి మరో ఇద్దరు స్నేహితులకు స్వల్పంగా గాయాలు అయ్యాయి.సంఘటన స్థలం నుంచి హుటాహుటిన స్థానికుల సహాయంతో 108 లో ఎల్లారెడ్డిపేట లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించి ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్నట్లు అతని తండ్రి కనకయ్య తెలిపారు, ఆయన ఆపరేషన్ కు లక్షల్లో ఖర్చు ఉన్నందున కుటుంబ పరిస్థితి బాగు లేనందున దాతలు 8500817503 ఇసంపల్లి కనకయ్య కు సెల్ నెంబర్ కు ఫోన్ పే గాని గుగుల్ ఫే ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ యాక్సిడెంట్ ను పలువురు అనుమానిస్తున్నారు.

# తడి చెత్త పొడి చెత్త పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన



**చురకలు విలేఖరి,ముస్తాబాద్ నవంబర్ 2 :** ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామంలో తడి చెత్త పొడి చెత్త పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శన కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డీ కళా బృందంచే కళా ప్రదర్శన చేపట్టారు తడి పొడి హాని కలిగించే చెత్తలు వేరు చేసి మన ఇంటి ముందుకు వచ్చే గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని ఇంటిలో మూడు చెత్త బుట్టలు వాడుతూ చెత్తలను వేరు చేయాలని మన ఇంటిలో మన వాడలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహ జ్యోతి మహాలక్ష్మి రైతు ఋణ మాఫీ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్వచ్ఛ ధనం పచ్చదనం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు ప్రతీ ఒక్కరూ వారి ఇంటి ముందర పెంచుకోవాలని గ్రామ ప్రజలకు పాటల ద్వార అవగాహన కల్పించిన్నారు. ఈ కార్యక్రమములో కళాబృందం టీమ్ లీడర్ ఎడమల శ్రీదర్ రెడ్డి ,కళాకారులు శ్రీరాముల రామచంద్రం,గడ్డం శ్రీనివాస్ గుగ్గిల్ల పర్శ రాములు ,వంతడుపుల గణేశ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**-పకడ్బందీగా చేపట్టాలి**
**తాసిల్దార్ సురేష్**



**చురకలు విలేఖరి,ముస్తాబాద్, నవంబర్ 2 :** ముస్తాబాద్ మండల కేంద్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి అని అన్నారు తాసిల్దార్ సురేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. శనివారం రోజున వార్డుల్లో ఎన్యూమారేటర్లు చేస్తున్న సర్వేను తాసిల్దార్ సురేష్ పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్క ఎన్యుమేరటర్ ఒక్క కుటుంబం కూడ తప్పకుండ నమోదు చేయాలని నమోదు చేసిన ఇంటికి తప్పకుండా సర్వేకు సంబంధించిన స్టికర్లు అంటించాలని అన్నారు మీవద్దకు వచ్చే మా సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ , ఎన్యుమరేటర్స్ పరశురామ్ గౌడ్ కార్యదర్శి మోతే రమేష్ పాల్గొన్నారు.

# ఒలింపియాడ్‌లో గాయత్రి విద్యార్థులకు ఇంటర్నేషనల్ ర్యాంకులు

**-అభినందించిన పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి**
**-ఒలంపియాడ్ పరీక్షకు హాజరు కావడం, రాంక్ సాధించడం గొప్ప విషయం**



**చురకలు ప్రతినిధి పెద్దపల్లి ,నవంబర్ 2 :** సమ్మర్-2024 లో ఇండియన్ స్కూల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ , బెంగుళూరు వారు నిర్వహించిన ఒలంపియడ్ ఎగ్జామ్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 6 వ తరగతి విద్యార్థులు పెద్ది సాయి తేజ - 48 వ ఇంటర్నేషనల్ ర్యాంక్, చాట్ల శ్రీమాన్ - 62 వ ఇంటర్నేషనల్ ర్యాంక్, మొహమ్మద్ రెహాన్ - 62 వ ఇంటర్నేషనల్ ర్యాంక్ మరియు 8 వ తరగతి విద్యార్థిని ఉట్నూర్ చక్రిక - ఇంటర్నేషనల్ 83 వ ర్యాంకులు సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఒలంపియాడ్ కు ఎంపికైన విద్యార్థులను పెద్దపల్లి జిల్లా విద్యాధికారిణి జి. మాధవి అభినందించారు. డి ఈ ఓ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒలింపియాడ్ పరీక్షలను రాయడం వల్ల నేటి పోటీ పరీక్షల విధానం, ప్రశ్నలు అడిగే పద్ధతి తదితర భవిష్యత్ కి ఉపయోగపడే ఎన్నో విషయాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. పోటీ పరీక్షలు రాసిన అనుభవం ఎక్కువగా లేకపోయినా, ఒలింపియాడ్ ఎగ్జామ్ ని చాలా బాగా రాసి, ఇంటర్నేషనల్ స్థాయి ర్యాంకులు సాధించడం అనేది గొప్ప విషయం అన్నారు. ఈ తరహా పరీక్షలు రాసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని మరియు మెడల్స్, ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి వారికి సర్టిఫికెట్లు మరియు మెడల్స్ ప్రదానం చేశారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్ పోటీ పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేలా, ఒలింపియాడ్ పరీక్షలు రాసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండడం వల్లనే ఈ రోజు మా పాఠశాల పిల్లలు ఇంటర్నేషనల్ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ పి. ఎం. షేక్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగురాళ్ల కలకలం





**చురకలు విలేకరి, ముస్తాబాద్, నవంబర్ 2 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వీరన్నపెల్లి మండలంలో రంగురాళ్ల కలకలం రేపింది. చిట్యాల గుట్ట ప్రాంతంలో మూడు రంగురాళ్లు దొరికాయి. అవి ఒక్కొక్కటి అరకిలో పైగా ఉండడంతో పాటుగా అచ్చం వజ్రం లాగా ఉన్నాయని అంటూ ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది .గ్రామంలోని హెూటల్ నడుపుతూ జీవనం సాగించే ఓ వ్యక్తి సీతాఫలాల కోసం వెళ్లగా అతనికి రంగురాళ్లు కనిపించాయి. హెూటల్‌కి వచ్చి నవారు ఆ రంగురాలను ను చూసి ఫోటోలు దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ గా మారాయి. పురా వస్తు శాఖ అధికారులు వాటిని స్వాధీ నం చేసుకొని అసలు అవి ఏమిటో తెలియజేయాలని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

## మొక్కలు నాటిన ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 02 :** వీణవంక మండల పరిధిలోని ఘన్ముక్ల గ్రామంలో ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది. మొక్కలు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎం.పి.టి.సి నాగిడి సంజీవరెడ్డి, కాంతాల రాజిరెడ్డి, యూత్ సభ్యులు మల్లేష్,విజయ్,అజయ్,శ్రావణ్,అఖిల్, విఘ్నేష్,రంజిత్,అరవింద్,రాజు మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మైసమ్మ గుట్ట ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేసి హద్దులు చూపెట్టండి

**-తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన తిమ్మాపూర్ గ్రామ రైతులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 02 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలోని మైసమ్మ గుట్ట వద్ద గల ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేసి హోద్దులు పెట్టాలని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రైతులు శనివారం తహాశీల్దార్ బోయిని రామచందర్ కు వినతిపత్రం సమర్పించారు, ఈ మేరకు వెంటనే స్పందించిన తహాసిల్దార్ బోయిని రామచందర్ స్థల పరిశీలన చేయాలని ఆర్ ఐ సంతోష్ ను ఆదేశించారు. తహాశీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ ఐ సంతోష్ శనివారం మైసమ్మ గుట్ట ప్రాంతాన్ని పరిపాలించారు, సర్వేయర్ ను సోమవారం పంపిస్తానని రైతులకు తాసిల్దార్ రామచందర్ హామీ ఇచ్చారు. అనంతరం తాసిల్దార్ రామచందర్ ఎంపీడీవో సత్తయ్య లు ఇంటింటి సర్వేలో భాగంగా తిమ్మపూర్ గ్రామాన్ని పరిశీలించారు, ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ రైతు సంఘం అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు శ్రీనివాస్ ఉపాధ్యక్షులు పద్ధతి చంద్రారెడ్డి , ప్రధాన కార్యదర్శి అభ్యన్ భీమయ్య సలహాదారుడు నమ్మిలకొండ సత్తయ్య సభ్యులు దేవేందర్, చెక్కల సత్తయ్య మాజీ ఎంపీటీసీ వరద బాబు మాజీ సర్పంచ్ అమ్నా సీత్య నాయక్ గడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ పరామర్శ



**చురకలు విలేకరి, కోరుట్ల, నవంబర్ 2 :** కోరుట్ల పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు పీసరి నరసయ్య ఇటీవల మృతి చెందగా శనివారం భీమునిదుబ్బలోని మృతుని కుటుంబ సభ్యులను నిజామాబాద్ ఎంపీ అరవింద్ పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీసరి నరసయ్య మృతి చెందడం బాధాకరమని, ఎల్లప్పుడూ ఈ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో సీనియర్ బిజెపి రాష్ట్ర నాయకులు, ప్రముఖ వైద్య నిపుణులు, నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే..కులగణన ప్రక్రియ ప్రతిష్ఠాత్మకం

**-రెండు దశాబ్దాల తర్వాత ఈ ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం హర్షణీయం**
**-సుడా ఛైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, నవంబర్ 2 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన ప్రక్రియను ప్రకటించిందని, ఈ కుల గణనలో నగర కాంగ్రెస్ కమిటీ శ్రేణులు ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ఎన్యుమరేటర్లకు సహాయ సహకారాలను అందించాలని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుల గణన ప్రక్రియ పై సమగ్ర కుటుంబ సర్వే పై విస్తృతస్థాయి కార్యకర్త సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి కోమటిరెడ్డి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమగ్రకుటుంబ సర్వేకు సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని, దేశములో తొలిసారిగా రాష్ట్రంలో జరుగుతున్న ఈసర్వేను, రేవంత్ రెడ్డి ప్రభుత్వము ప్రతిష్టాత్మ కంగా తీసుకుందని, ఈ సర్వే రాబోయే కాలములో అన్ని రకాల పథకాలు అందుటకు, ఇది ఒక మెగా హెల్త్ చెకప్ లాగా సమాచా రముతో పాటుగా భవిష్యత్ ప్రక్రియ పూర్తి చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి తప్పకుండా ప్రతి ఒక్కరూ సమాచారము సేకరిస్తున్న వారు సమాచార ము తెలుపుతున్న ప్రతి తెలంగాణ బిడ్డ ఈ యొక్క సర్వే లో భాగస్వాములై సహరించాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైంది

**-కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్**

**చురకలు విలేఖరి,ముస్తాబాద్, నవంబర్ 2 :** రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ రాష్ట్ర కేటీఆర్ సేన అధ్యక్షులు మెంగని మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను ముంచిందన్నారు. అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చిన ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు దసరా నుండి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశామన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించిన గత నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద నిద్రపోతున్నారన్నారు. ఒకవైపు వర్షాలు,మరోవైపు ప్రభుత్వం చేసిన మోసంతో రైతులు ఆందోళన చెందు తున్నారని విమర్శించారు. ప్రభుత్వం



వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వంలో పరిపాలన కుంటుపడిందన్నారు. ప్రాధాన్యత అంశాలను విస్మరించి ఇష్టం వచ్చినట్లు పరిపాలన చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**-ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 2 :** జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటిం చిందని తెలిపారు. దొడ్డు, సన్న రకం ధాన్యం కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేసి వేరువేరుగా స్టోరేజ్ చేయాలన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరిట ధాన్యం కోతలు విధించవద్దని.. కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీ డియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కరీంనగర్ జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన జీవో 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని, జిల్లాలో అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లలో స్పేస్ అందుబాటులో ఉందని ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు.కరీంనగర్ జిల్లావ్యాప్తంగా 340 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని.. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 303 కేంద్రాలకు రైతులు సుమారు 22,600 క్వింటాళ్ల పంటను తీసుకొచ్చారని అన్నారు. జిల్లాలో మొదట చిగురుమామిడి మండలంలో మూడు, రేణిగుంటలో ఒక కేంద్రం ప్రారంభించామన్నారు. ఎప్పటికప్పుడు మండల స్పెషల్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి డీఎం రజనీకాంత్, డీఎస్ఓ నర్సింగారావు, డీసీఓ రామానుజాచారి తదితరులు పాల్గొన్నారు.


## కూడళ్ళ నిర్వహణను పరిశీలించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 02 :** కూడళ్ళలో లైటింగ్ గాని ఫౌంటైన్ లు గాని ఎందుకు పని చేస్తలేవు అని కాంట్రాక్టర్ మరియు అధికారులతో కలిసి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఇందిరా చౌక్ వద్ద పరిశీలించారు. నిర్వహణ బాధ్యత రెండు సంవత్సరాలు కాంట్రాక్టర్ దే అయినప్పటికీ ఎందుకు ఏవీ పని చేస్తలేవనీ నరేందర్ రెడ్డి కాంట్రాక్టర్ ను అడిగారు. ఇంకా బిల్లు రావలసింది ఉంది అని కాంట్రాక్టర్ పేర్కొనగా అవసరమైన మేరకు అధికారులు పరిశీలిస్తారు కానీ ముందు వెంటనే అన్ని మరమ్మతులు చేపించాలని సుడా చైర్మన్ పేర్కొన్నారు. వారంలోగా మరమ్మతులు చేపించి పని చేసే విధంగా చేస్తానని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారు.ఈఈ యాదగిరి,శ్రవణ్ నాయక్, డివిజన్ అధ్యక్షుడు పెద్దిగారి తిరుపతి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కీర్తి కుమార్,మాసూం ఖాన్,అస్తపురం రమేష్, మారుతి రావు తదితరులు పాల్గొన్నారు.

## తిట్ల పురాణాలకు బ్రాండ్ అంబాసిడర్లు బిఆర్ఎస్ లీడర్లు

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 2 :** బిఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ వినోద్ రావు కేంద్రమంత్రి బండి సంజయ్ పై చేసిన అనవసర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, బండి సంజయ్ అనవసరంగా ఎవరిపై నోరు జారే వ్యక్తి కాదని, కేంద్ర ప్రభుత్వం పై , బిజెపి గురించి అనవసర వ్యాఖ్యలు చేసేవారికి ఆయన రీతిలో గతంలో కానీ , ఇప్పుడు కానీ సమాధానం చెబుతున్నారని , అవి తిట్లంటే ఎలా ..? అసలు తిట్ల పురాణాలకు బ్రాండ్ అంబాసిడర్లు బిఆర్ఎస్ నేతలు, వారి పార్టీ అధినేతలేననే విషయం వినోద్ రావు గుర్తుపెట్టుకుని మాట్లాడితే మంచిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధన కోసం కీలక భూమిక పోషించిన బిజెపి నేడు రాష్ట్ర అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తుందన్నారు. ఆదిశగానే తెలంగాణ అభివృద్ధి కోసం నిధులు, కేటాయింపులు జరుగుతున్నాయని, పదేళ్లలో తెలంగాణ దిశా దశ మార్చడానికి ఎంతో కృషి చేసిందన్నారు.

## ఇందుర్తి స్వర్ణకార నూతన కమిటీ ఎన్నిక



**చురకలు విలేకరి చిగురుమామిడి నవంబర్ 2 :** మండలంలోని ఇందుర్తి గ్రామ స్వర్ణకార కుటుంబ సభ్యులందరూ నల్ల పోచమ్మ గుడి ఆవరణలో సమావేశమై గుడి పునర్నిర్మాణం నిర్మించడానికి...ఇందుకు గాను కమిటీని ఏర్పాటు చేస్తూ ...అధ్యక్షులును ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా తాడూరి గోపాల స్వామి,ఉపాధ్యక్షులుగా కొక్కొండ శంకర్ ,ప్రధాన కార్యదర్శిగా కందుకూరి చంద్రమౌళి, కోశాధికారిగా కొక్కొండ రవీందర్ చారి, గౌరవ అధ్యక్షులుగా పెందోట రత్నమయ్య చారి, సలహాదారులుగా పెందోట లక్ష్మణ చారి, కమిటీ సభ్యులుగా కొక్కొండ శ్రీహరి,పెందోట మహేందర్ చారి, కందుకూరు రాజు, కొక్కొండ సత్యనారాయణ,పెందోట అమరేంద్ర చారి ,పెందోట రఘు, కొక్కొండ సతీష్, శ్రావణ్ ,శ్రీధర్ తదితరులు కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# ఎస్సి నేతకాని పేరును పొందుపరచాలని కలెక్టర్‌కు వినతి



**చురకలు విలేకరి ఎండపల్లి, నవంబర్ 02 :** నేతకాని సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుర్గం రవీందర్ నేత ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు శనివారం వినతి పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేస్తున్న సందర్భంలో కులగనన ఫార్మాట్లో (మాల సాలె నేథని) కులం పేరు తప్పుని తొలగించి (ఎస్సి - నేతకాని )కులం పేరును పొందుపరిచి ప్రస్తుతం ఎస్సి కులం కోడ్ నంబర్ (40) ద్వారా నేతకాని కులం పేరుతో సర్టిఫికెట్లు పొందుతున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల ఘణన చేస్తున్న సంధర్భంలో సర్వే ఫార్మాట్లో కోడ్ నెంబర్ 40లో నేథని (ఎస్సి నేతకాని) కులం పేరును తొలగించి కోడ్ నెంబర్ 40లో పేరును పొందుపరిచారని అన్నారు. ఈసందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుర్గం రవీందర్ నేత మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రములో నేతకానీలు సుమారు 15లక్షల నుండి 20లక్షల జనాభా కలిగిన ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి కుల గగన సర్వేలో ఎస్సి నేతకానీ ఏ కేటగిరిలో కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలొ జిల్లా నాయకులు బండారి శివ శంకర్, ధర్మారం మండల అధ్యక్షులు రాగుల మల్లేష్, ప్రధానకార్యదర్శి గోగు దేవేందర్, వెల్గటూర్ మండల అధ్యక్షులు తలపల్లి సత్యనారాయణ, నాయకులు తలపల్లి లక్ష్మన్, ఎండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బేంబడి నరేష్, ధర్మపురి మండల ఇంచార్జి ముడిమడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకే సమగ్ర కుటుంబ సర్వే

**-సర్వే చేయనున్న అధికారులకు కాంగ్రెస్ శ్రేణులు అండగా నిలవాలి, సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**-రాష్ట్ర రవాణా.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 2 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం మేరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టనున్న నేపథ్యంలో శనివారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర రవాణ.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కరీంనగర్ హుజురాబాద్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు పురుమల్ల శ్రీనివాస్ ఒడితల ప్రణవ్ బాబు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లాకు చెందిన ముఖ్య నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ గారు మాట్లాడుతూ సమగ్ర కుల గణన ఇంటింటి సర్వే ఆవశ్యకత ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ జిల్లా కాంగ్రెస్ నేతలు కుల గణన చేసే ఎన్రోల్మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి గడప కి వెళ్లి చెప్పాల్సిన అంశాల పై కార్యకర్తలకు వివరించడం జరిగింది.కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ పరిధిలో ఉదయం 7 నుండి సాయంత్రం 7 వరకు ప్రతి అంశం పై మాట్లాడుకుందాం.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణలో 33 జిల్లాలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.సంబంధిత శాఖ మంత్రి గా కొన్ని అంశాలు మీ దృష్టికి తీసుకొస్తున్న.కామారెడ్డి డిక్లరేషన్ లో కుల గణన చేసి బీసీ రిజర్వేషన్ల సంఖ్య పెంచుతామని చెప్పాం.పిబ్రవరి 4 న కుల గణన పై క్యాబినెట్ తీర్మానం చేసింది.ఫిబ్రవరి 15 న శాసన సభ లో మీ కరీంనగర్ బిడ్డ గా తీర్మానం పెట్టిన తరువాత 150 కోట్లు కేతాయించిది. నిరంజన్ చైర్మన్ గా ముగ్గురు సభ్యుల తో బీసీ కమిషన్ ఏర్పాటు చేసింది. ప్లానింగ్ కమిషన్ కు అప్పగించింది. టీచర్ల తో కూడా ఈ సర్వే నిర్వహించాలని జీవో ఇచ్చింది.రాష్ట్రంలో 80-90 వేల వరకు క్షేత్ర స్థాయి వరకు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేస్తారు.ప్రతి ఒక్కరికీ 150 ఇల్లు వివరాలు సేకరిస్తారు.56 ప్రశ్నలతో ఒక ప్రశ్నపత్రం తయారు చేశారు.కరీంనగర్ జిల్లాలో 3 లక్షల 70 వేల ఇళ్లకు 2500 మంది సర్వే చేస్తారు.ప్రభుత్వం నుండి సర్వే చేస్తున్న అధికారులతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇతర నేతలు ఒక టీం గా ఏర్పడి ఇందిరమ్మ కమిటీ ,బీసీ సెల్ ,ఎస్సి సెల్ ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు వారికి ఎన్యుమారెట్స్ కి అండగా వెళ్లి కుటుంబాలకు కుల గణన సర్వే పై చెప్పాలి.దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ కార్యక్రమం చేపడతాం అని చెప్పాలి.ప్రతి ఇంటికి కాంగ్రెస్ కార్యకర్తలు వెళ్లి మన నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ దీని వల్ల అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పాలి.కుల గణన మన బాడి కి ఎక్స్ రే లాగ ప్రజలకు న్యాయం చేయడానికి పని చేస్తుంది.బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ,కార్యనిర్వహక అధ్యక్షుడు ,శాసన సభా ప్రతిపక్ష నేత వారి కుటుంబ సభ్యులే.. అందులో ఒక పదవి బీసీ లకు ఇవ్వండి.ఇంటి సమస్యలు పరిష్కారం చేసుకోవడానికి మన కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో కూర్చొని మాట్లాడుకుందాం. ఎదుటి వారు బి ఆర్ ఎస్, బిజెపి నేతలు మన పార్టీ మీద దాడి చేస్తే మూకుమ్మడిగా కలిసి ఎదురు దాడి చేయాలి.మన పార్టీ నీ ఎదుటి వ్యక్తులు తిడితే తల్లిని తిట్టినట్టుగా భావించాలి. గ్రామాల్లో ఎవరికి తలవంచుకుని అవసరం లేదు.బి ఆర్ ఎస్, బీజేపీ నేతలను గ్రామాల్లో గట్టిగా నిలదీయాలి. లక్ష రూపాయల రుణమాఫీ ఐదు సంవత్సరాలు చేశారు .మేము లక్ష ,లక్ష 50 వెలు ,2 లక్షల లోపు ఉన్న వారికి రుణమాఫీ చేశాం.2 లక్షల పైన ఉన్నవారికి కూడా రుణమాఫీ చేస్తం పైన ఉన్న అప్పు కట్టుకుంటే 2 లక్షల జమ చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు.రైతు రుణమాఫీ చేశామని గ్రామాల్లో రచ్చబండ దగ్గర బల్లగుద్ది చెప్పాలి.మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ,10 లక్షల ఆరోగ్య శ్రీ ,500 కి గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ రాకపోతే ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పిర్యాదు చేయండి.వాళ్ళకి అవి ఇప్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ది.ప్రతి నియోజకవర్గానికి ఇల్లు లేని పేదలకు 3500 ఇల్లు ఇప్పించే బాధ్యత మన ప్రభుత్వం ది.బండి సంజయ్ గారు తెలంగాణ కు ఏం తెచ్చారు..తెలంగాణ కు ఒక్క రూపాయి కేటాయించలేదు.మంచైనా చెడైనా ఈ జిల్లా మంత్రిగా నాదే బాధ్యత.మీకు అండగా ఉంటాం..పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది ఎవరు అధైర్య పడవద్దు.ఈ జిల్లా నుండి కవ్వంపల్లి సత్యనారాయణ ,మేడిపల్లి సత్యం ఎమ్మెల్యేలుగా ఉన్నారు..పోటీ చేసిన ప్రణవ్,శ్రీనివాస్ అన్నారు.గతంలో వాళ్ళు దోపిడీ చేశారు.ఈ ప్రభుత్వ ఉద్దేశ్యం దోపిడీ కాదు.ఎక్కడ అవినీతి జరిగిన చర్యలు తీసుకునే సానుకూల వాతావరణం కల్పిస్తున్నాం.ఇది చరిత్ర లో నిలిచిపోయే కార్యక్రమం తెలంగాణ నుండి ప్రారంభం అవుతుంది.ఇందులో పాల్గొనడం మన అదృష్టం ఒక చారిత్రాత్మక ఘటనలో మన భాగస్వామ్యం అవడం చరిత్రలో ఉంటుంది.నా 150 ఇళ్లకు సక్రమంగా సమాచారం అందించడానికి నా కృషి ఉంటుందని అందరూ భావించాలి.ప్రతి ఒక్కరూ గురుకుల హాస్టల్ కి వెళ్లి స్విట్లు పంచి విద్యా ర్థులతో సంబరాలు చేసుకోండి.10 సంవత్సరాలుగా మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచింది .విద్యార్థులకు నాణ్యమైన భోజనం కల్పిస్తున్నాం.గురుకుల అద్దె బకాయిలు 50 శాతం చెల్లించాం.. దసరా తరువాత గెట్లకు తాళాలు వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించాం.కుల గణన ద్వారా ఎవరికింతో వారికి అంత న్యాయం జరగాలని మన నాయకుడు రాహుల్ గాంధీ గారు చెప్పినట్టు ముందుకు పోవాలి.ప్రతి ఇంటికి కాంగ్రెస్ కార్యకర్తలుగా తిరిగండి ప్రజల్లో ఏదైనా అసంతృప్తి ఉంటే వారి దగ్గర నుండి సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించండి.ఈ సమావేశంలో నాయకులు బొమ్మ శ్రీరామ చక్రవర్తి, వైద్యుల అంజన్ కుమార్, సమద్ నవాబ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండితాజ్, పులి ఆంజనేయులు గౌడ్, మునిగంటి అనిల్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, మధు,చర్ల పద్మ, అబ్దుల్ రహమాన్, బోనాల శ్రీనివాస్, ఆకారపు భాస్కర్ రెడ్డి,ఎం రాజేందర్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, వెన్న రాజ మల్లయ్య, పులి కృష్ణ, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, కుర్రపోచయ్య, కర్ర రాజశేఖర్, పత్తి కృష్ణారెడ్డి, లతోపాటు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మండల/బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా/నగర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# పగలు...పంతాలతో సాధించేదేమిటి?



**-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 2 :** “పగలు, పంతాలు, రాజకీయ కక్షలతో సాధించేదేమీ లేదు. కార్యకర్తలు కొట్టుకోవడం, గొడవలు పడటం తప్ప. ఎన్నికల వరకే రాజకీయాలు. ఆ తరువాత రాజకీ యాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధి చేసుకుందాం. ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దాం”...అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ ప్రోటోకాల్ పాటించలేదని, కేంద్రం మంజూరు చేసిన నిధులను కూడా దారి మళ్లించిందని మండిపడ్డారు. కమీషన్లు, పేరు ప్రఖ్యాతలకే ప్రాధాన్యమిచ్చిందే తప్ప నిబంధనల ప్రకారం పనిచేయ లేదని, అధికారులను కూడా పనిచేసుకోనివ్వ లేదని అన్నారు.ఈరోజు ఉదయం చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కేంద్రానికి విచ్చేసిన బండి సంజయ్ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభతో కలిసి రూ.25 కోట్ల వ్యయంతో మల్యాల చౌరస్తా నుండి కాచారం వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా నేతలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమా నికి కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమాన్ని పూర్తి చేయ డాన్ని గమనించిన బండి సంజయ్ ఆనందం వ్యక్తం చేశారు.

# వైభవంగా గోదావరి హారతి ప్రారంభం



**-గోదావరికి దొప్పలలో దీపాల సమర్పణ**

**రామ కిష్టయ్య సంగన భట్ల**

కార్తీకమాసం సందర్భంగా గోదావరి హారతిలో బాగంగా ప్రారంభ దినమైన శని వారం దేవస్థానం ఏ సీ, ఈ ఓ సంకటాల శ్రీనివాస్ దర్శకత్వంలో, వేద పండితులు అర్చకులు సిబ్బంది, ప్రధానంగా మహిళలు తోడు రాగా, శ్రీలక్ష్మి నరసింహా స్వామి వారి ఆలయం నుండి మేళతాళాలతో, మంగళ వాద్యాలతో, నేపథ్య సంగీతంతో, గోదావరి నదివరకు చేరుకున్నారు.ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, నది వద్ద స్వాగతించిన అనంతరం దేవస్థాన ఆస్థాన వేద పండితులు బొజ్జ రమేశ్ శర్మ, పాలేపు ప్రవీణ్ శర్మ అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, నరసింహ మూర్తి, అరుణ్, సంతోష్, కుమార్, రాజ గోపాల్ శర్మ, నవీన్, వంశీ, అశ్విన్, కళ్యాణ్ తదితరులు



పుణ్యాహ వాచనం, కలశ గణపతి విష్వక్సేన పూజ, గోదావరి మాత అర్చన, షోడశోపచార పూజలు, మంత్ర పుష్పం ఆదిగా విశేష పూజలు గావించిన అనంతరం గోదావరి నదికి హారతులు సమర్పించి, నదిలో దీపాలు వదిలి పెట్టారు. సమర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, సత్యనారాయణ, గోపాల్, తిరుపతి, సురేశ్, వెంకటేశ్, సిబ్బంది పాల్గొన్నారు. కార్తీక మాసం తొలి రోజు నిర్వహించే సాంప్రదాయ గోదావరి హారతి కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.